క్లుప్తంగా

పేదకుటుంబానికి చేయూత



పరకాల: అనారోగ్యంతో మృతి చెందిన మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన మంగళపల్లి శైలజ కుటుంబానికి పరకాల 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణాచారి నిత్యావసర వస్తువులను సోమవారం ఉచితంగా అందజేశారు. మృతురాలికి భర్త మహేశ్, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కౌన్సిలర్ 50 కిలోల బియ్యంతో పాటు నిత్యావసర వస్తువులు అందజేశాడు. పరామర్శించిన వారిలో ముష్కు దేవేందర్, వడ్ల మొగిళి, పుట్ట రవీందర్, మోత్కూరి మహేందర్, పుట్ట నరేష్, చందుపట్ల వెంకటరెడ్డి , చెల్పూరి రాజు, కందికొండ రాజు, పల్లెబోయిన రాంబాబు పాల్గొన్నారు.

బైక్‌లు ఢీ.. ముగ్గురికి గాయాలు

పరకాల: మండలంలోని కామారెడ్డిపల్లె శివారులోని హనుమకొండ రహదారిపై రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో ముగ్గురు యువకులకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు అందించిన సమాచారంతో 108 వాహనంలో పరకాల సివిల్ ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో నడికూడ మండలం చౌటుపర్తి గ్రామానికి చెందిన జావాజీ అఖిల్, ల్యాబెల్ల హరీష్, శాయంపేట మండలం గోవిందాపూర్‌కు చెందిన అజారొద్దీన్ ఉన్నారు. వీరి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: వరంగల్‌లోని పలు ప్రాంతాల్లో ఈనెల 18న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని టీజీ ఎన్పీడీసీఎల్ వరంగల్ టౌన్ డీఈ శెంకెశి మల్లికార్జున్ తెలిపారు. బెస్తం చెరువు, రాంగోపాల్‌పూర్, నక్కలపల్లి ప్రాంతాల్లో ఉదయం 8గంటల నుంచి 11గంటల వరకు పోచమ్మమైదాన్, కల్యాణి నగర్, టీచర్స్ కాలనీ, ఏకశిల నగర్, నవయుగ కాలనీ, గణేష్ నగర్ ప్రాంతాల్లో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మెట్టుగుట్టపై రామకోటి స్తూపానికి ప్రత్యేక అర్చనలు



మడికొండ: ఏకాదశి సందర్భంగా మెట్టుగుట్టపై ఉన్న రామకోటి స్తూపానికి సోమవారం ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం రామకోటి పుస్తకాలను అందులో నిక్షిప్తం చేశారు. కార్యక్రమంలో అర్చకులు విష్ణువర్ధనాచార్యులు, సత్యనారాయణ శర్మ, కార్యనిర్వాహణాధికారి శేషుభారతి, ధర్మకర్తలు బైరి రాజు, దండిగం శ్రీనివాస్, రోడ్డ దయాకర్, ఆలయ సిబ్బంది, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

మామునూరు: ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపం చెందిన ఓ వ్యక్తి క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి సోమవారం మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం ఖిలా వరంగల్ మండలం అల్లీపురం గ్రామానికి చెందిన పోతుగంటి సోమేశ్వర్ (28) కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడు. దాంతో తీవ్ర మనస్తాపంతో శుక్రవారం మధ్యాహ్నం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు వెంటనే ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. మృతుడికి భార్య సరస్వతి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. సరస్వతి ఫిర్యాదు మేరకు మామునూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణవేణి తెలిపారు.

బాలికను వంచించిన యువకుడిపై పోక్సో కేసు

కాజీపేట: బాలికను ప్రేమపేరుతో వంచించిన ఓ యువకుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ మండల పరిధిలోని భట్టుపల్లికి చెందిన రాజా రపు ఉమేష్.. తన దగ్గరి బంధువైన ఓ బాలికను బలవంతం చేసి అత్యాచారం చేశాడు. సదరు బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

ఎల్కతుర్తి : కొత్తపల్లిలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



ఆత్మకూరు : గుడెప్పాడ్‌లో..



వేలేరు : ఈద్గాలో..



భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

ఎల్కతుర్తి: బక్రీద్ పండగను పురస్కరించుకొని భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాల్లోని వివిధ గ్రామాల్లో ముస్లింలు సోమవారం బక్రీద్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పిల్లలు, పెద్దలు నూతన వస్త్రాలు ధరించి సమీపంలోని మసీదులు, ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు ఆలాయ్ బలాయ్ చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కార్యక్రమంలో మహ్మద్ రషీద్, ఎండీ.ఖాజామీయా, మోదం సాబ్, యాకూబ్, ఆమద్‌పాషా, రహీమ్, ఆదిల్, అజీజ్, అఫ్సర్, నిజాముద్దీన్, ఎస్సై సాయిబాబు, తదితరులు పాల్గొన్నారు.

పరకాల: త్యాగాలకు ప్రతీకైన బక్రీద్ పర్వదిన వేడుకలను పరకాల పట్టణంలో ముస్లింలు సోమవారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. బస్టాండ్ సమీపంలోని పెద్ద మసీద్, దర్గా ప్రాంతాలకు చేరుకున్న ముస్లింలు సాముహిక ప్రార్థనలతో అలయ్ బలాయ్‌లతో శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మహమ్మద్ ప్రవక్త బోధించిన సమైఖ్యత, సోదరభావాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు సోదా రామకృష్ణ అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, కౌన్సిలర్స్ మడికొండ సంపత్‌కుమార్, ఏకు రాజు, నాయకులు నల్లెల అనిల్, పసుల రమేష్, బండి సదానందం, ఎం.డీ రంజాన్ అలీ, ఈర్ల చిన్ని, ఎం.డీ సాబీర్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం బక్రీద్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేక ప్రార్థనలు చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

శాయంపేట : మండల కేంద్రలోని బీసీ కాలనీ సమీపంలోని ఈద్గా మైదానంలో సోమవారం బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని మత గురువు అబ్దుల్లా సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి భక్తి శ్రద్ధలతో వేడుకలను నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో ముస్లింలు రాజ్‌మహ్మద్, అంకూశావలి, రఫీ, సర్వర్, సాధిక్, కమురుద్దీన్, జమాలుద్దీన్ , జానీషైదా, పాషా పాల్గొన్నారు.

కమలాపూర్ : త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ వేడుకలను మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ముస్లింలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ఈద్గాల్లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

వేలేరు : మండల వ్యాప్తంగా బక్రీద్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. వేడుకల్లో మండల కో ఆప్షన్ సభ్యుడు జానీ, మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్, మత పెద్దలు పాల్గొన్నారు.

ఐనవోలు: మండలంలోని ఆయా మజీద్ ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



ఆత్మకూరు : హౌజుబుజుర్గులో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



ఎల్కతుర్తి : భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో..



శాయంపేట : ఈద్గా మైదానంలో..



కమలాపూర్‌లో..



ఐనవోలు : ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



ఎల్కతుర్తి : ముల్కనూర్ వేడుకల్లో పాల్గొన్న ఎస్సై సాయిబాబు, ముస్లింలు

సమస్యల పరిష్కారానికి విద్యుత్ ప్రజావాణి



వినియోగదారుల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న ఏఈ కె.విశ్వప్రసాద్

నడికూడ: మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి విద్యుత్ ప్రజావాణిలో ప్రతీ సోమవారం స్థానిక సబ్‌స్టేషన్ వద్ద ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వినియోగదారుల అర్జీలను స్వీకరించబడునని ఏఈ కె.విశ్వప్రసాద్ తెలిపారు. సోమవారం సబ్‌స్టేషన్‌లో విద్యుత్ ప్రజావాణి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వినియోగదారులు చేసే ఫిర్యాదులను సమీక్షించి సకాలంలో పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



గణేశ్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న వెంకటేశ్వర్లు

శాయంపేట : మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ టౌన్ అధ్యక్షుడు పాడిశెట్టి గణేశ్ తల్లి రాజేశ్వరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. సోమవారం బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, తెలంగాణ రాష్ట్ర రైతు విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు గంట శ్యాంసుందర్ రెడ్డి, దుంపల మహేందర్‌రెడ్డి, అడప ప్రభాకర్, చల్లా శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

చట్టపరమైన చర్యలకు జాప్యమెందుకు?

- లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన బాధితుడు

ఐనవోలు: చట్టపరంగా నిందితులపై చర్యలు తీసుకోవడానికి ఎస్సై ఎందుకు జాప్యం చేస్తున్నాడో అర్థం కావడంలేదని ఓ బాధితుడు లిఖితపూర్వకంగా విలేకరులకు సోమవారం ఫిర్యాదు చేశాడు. వివరాల్లోకి వెళితే.. వరంగల్ హంటర్ రోడ్‌లో నివాసం ఉంటున్న సముద్రాల స్వామి మండలంలోని నందనం శివారులో సర్వేనంబర్ 555లో ఎకరం నాలుగు గుంటల భూమిని బోయినపల్లి సుధాకర్ వద్ద 12 ఏళ్ల క్రితం కొనుగోలు చేశాడు. అట్టి భూమిలో జామాయిల్ మొక్కలు నాటాడు. అప్పటి మొక్కలు పెరిగి పెద్ద వృక్షాలుగా మారాయి. రెండు నెలల క్రితం ఏడుగురు వ్యక్తులు దొంగతనంగా చెట్లను నరికి ట్రాక్టర్లలో పట్టుకెళ్లారు. గ్రామస్తుడి ద్వారా సమాచారం తెలుసుకుని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సీఐ, ఎస్సై, కానిస్టేబుల్ ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. చుట్టుప్రక్కల రైతుల వాంగ్మూలం నమోదు చేసుకుని ఏప్రిల్ 8న ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. 70 రోజులు గడుస్తున్నా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా పోలీసులు ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశాడు. ఎస్సై అనిల్‌కుమార్‌ను వివరణ కోరగా భూమి సర్వే చేసి నివేదిక అందించాలని తహసీల్దార్‌ను కోరినట్లు చెప్పారు. విచారణ రిపోర్టు పెండింగ్‌లో ఉందని.. అందిన తర్వాత చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.



జామాయిల్ చెట్లు తొలగించి ఉన్న ప్రదేశం

విద్యా కుసుమానికి సన్మానం




భువనకృతిని సన్మానిస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘం బాధ్యులు

హన్మకొండ చౌరస్తా: పదో తరగతిలో 10 జీపీఏ సాధించిన మడుపోజు భువనకృతిని హనుమకొండ జిల్లా విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం, ఉమ్మడి వరంగల్ జిల్లా కార్పెంటర్ అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో సన్మానించారు. అలంకార్ జంక్షన్‌లోని టీఎన్జీఓఎస్ భవన్‌లో సోమవారం జరిగిన కార్యక్రమంలో భువనకృతికి రూ.15వేల నగదు, ల్యాప్‌టాప్‌ను అందజేశారు. కార్పెంటర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు అలుగోజు కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన సన్మానసభలో విశ్వకర్మ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచార్యులు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విశ్వబ్రాహ్మణ విద్యా కుసుమం భువనకృతి అని కొనియాడారు. ప్రతిభావంతులైన విశ్వబ్రాహ్మణ విద్యార్థులకు ఉన్నత విద్యా కోసం అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని అన్నారు. కార్యక్రమంలో వీణవంక సదానందం, రామోజు నాగసోమేశ్వరా చారి, రాళ్లబండి వీరాచారి, వేమునూరి సోమేశ్వర్, కత్రోజు లింగాచారి, సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

పొదుపు.. జీవితానికి మలుపు

మామునూరు: పొదుపు జీవితానికి మలుపు లాంటిదని కొండపర్తి ప్రతాపరుద్ర పురుషుల పొదుపు సమితి అధ్యక్షుడు మందల సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం తిమ్మాపురం గ్రామంలోని శ్రీరామ పురుషుల పొదుపు సంఘంలో సభ్యులైన నర్ర యాకయ్య, కొండోజు మురళిలు మరణించగా వారికి బీమా డబ్బులు వారి నామినీలకు ఒక్కొక్కరికి రూ. 40 వేల చొప్పున ఇద్దరికి రూ. 80 వేలు అందజేశారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ సంఘంలో సభ్యులుగా చేరాలని సూచించారు. చిన్నప్పటి నుంచి పొదుపు అలవాటు చేసుకుంటే భవిష్యత్‌లో ఎటువంటి కష్టాలు ఉండవన్నారు. సంఘంలో సభ్యులుగా ఉండి చనిపోతే సాధారణ మరణం కింద రూ.40వేలు, ప్రమాదం జరిగితే రూ.2 లక్షల ఇన్సూరెన్స్ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో శ్రీరామ పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడు బండి రాజు, ఉపాధ్యక్షుడు మేకల అనిల్‌కుమార్, సంఘ పాలకవర్గ సభ్యుడు గాదె రమేష్, మేకల సతీష్ కుమార్, బైరి రమేష్, కొత్తపెల్లి ఎల్లయ్య, ముప్ప రాజు, ముప్ప అశోక్, గోపరాజు సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలకు బీమా డబ్బులు అందజేస్తున్న మందల సుదర్శన్‌రెడ్డి

గణపతి సచ్చిదానంద స్వామి జన్మదిన వేడుకలు



హన్మకొండ కల్చరల్: వరంగల్ ములుగురోడ్డులోని వరద దత్తాక్షేత్రంలో జగద్గురువు గణపతి సచ్చి దానంద స్వాయి జన్మదిన వేడుకను సోమవారం నిర్వహించారు. అర్చకుడు రాపాక గోపికృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, సామూహిక భగవద్గీత పారాయణం చేశారు. అనంతరం హనుమకొండలోని ప్రభుత్వ మహిళా ప్రసూతి ఆస్పత్రిలో అన్నప్రసాదాల వితరణ చేశారు. ఆస్పత్రి ఆర్ఎంఓ సారంగపాణి ముఖ్యఅతిథిగా పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ట్రస్ట్ సభ్యులు వైవీ. వామన్‌రావు, శివరామకృష్ణ ప్రసాద్, తోట శివకుమార్, నిమ్మల యుగంధర్, శ్రీనివాస్, విజేందర్ రెడ్డి, కుమారస్వామి, రవీందర్ పాల్గొన్నారు.

'అక్రమ కేసులకు భయపడేది లేదు'

కేయూ క్యాంపస్: కాంగ్రెస్ ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులకు భయపడేది లేదని బీఆర్ఎస్వీ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్ అన్నారు. కాకతీయ కళాతోరణాన్ని తెలంగాణ రాజముద్ర నుంచి తొలగించొద్దని ఈనెల 1న కేయూ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టగా బీఆర్ఎస్వీ నాయకులపై కేయూ పోలీసులు కేసు నమోదు చేసి రెండు రోజుల క్రితం అరెస్టు చేసి సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ సోమవారం మాట్లాడుతూ ప్రజాస్వామ్యయుతంగా చేసిన నిరసనకు తమపై కేసులు పెట్టడం శోచనీయమని వాపోయారు. సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ నోటిఫికేషన్ ఇచ్చేవరకు బీఆర్ఎస్వీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని వెల్లడించారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి సంగాని సూర్య కిరణ్, రూరల్ జిల్లా కో ఆర్డినేటర్ నాగరాజు, రాష్ట్ర నాయకుడు గొల్లపెల్లి వీరస్వామిని అరెస్టు చేయగా వారు సొంత పూచీకత్తుపై విడుదల అయ్యాయని పేర్కొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగిఉండాలి



కాజీపేట: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా రక్షణ కోసం కల్పిస్తున్న 5 రకాల చట్టాలపై మహిళలు అవగాహన కలిగి ఉండాలని లీగల్ కౌన్సెలర్ శ్రీదేవి సూచించారు. కాజీపేట పట్టణంలో సఖి కేంద్రం ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై అవగాహన సదస్సును సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల కోసం సఖి సహాయ కేంద్రం 24 గంటల పాటు పని చేస్తోందని వివరించారు. బాధిత మహిళలు, బాలికలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో కేసు వర్కర్ హరిత, మహిళా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

నాగయ్య సేవలు మరువలేనివి

ఆత్మకూరు : రిటైర్డ్ తహసీల్దార్ మన్నె నాగయ్య సేవలు మరువలేనివి అని రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ విజయచందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెంచికలపేటలో సోమవారం హనుమకొండ రెడ్‌క్రాస్ సొసైటీ మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో పెంచికలపేట గ్రామస్తుడు రిటైర్డ్ తహసీల్దార్ నాగయ్య జ్ఞాపకార్థం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. నాగయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రజలకు ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి వృద్ధులకు సంబంధించినటువంటి సమస్యలకు ఉచితంగా మందులను ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ నాగయ్య స్వచ్ఛంద సంస్థల ద్వారా చేసినటువంటి సేవలను కొనియాడుతూ గుర్తు చేసుకోవడం జరిగిందన్నారు . కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ కోశాధికారి డాక్టర్ పాపిరెడ్డి, పాలకవర్గ సభ్యులు డాక్టర్స్ సంధ్యారాణి హరిప్రసాద్, వైద్యులు కిషన్‌రావు, మదన్‌మోహన్‌రావు, రెడ్‌క్రాస్ సిబ్బంది గుల్లెపెల్లి శివకుమార్, క్రాంతి, అనిల్, నరసింహాచారి, బలవంతుల రాజు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, సముద్రాల రవి తదితరులు పాల్గొన్నారు.



శిబిరంలో వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యులు

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

హన్మకొండ అర్బన్: కేంద్ర ప్రభుత్వ పరిధిలోని కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం సమస్య, ఉద్యోగుల ఇన్‌కం ట్యాక్స్ పరిధి పెంపుదల డిమాండ్ పరిష్కారానికి తమవంతు సహాయ సహకారాలు అందించాలని వరంగల్ ఎంపీ కడియం కావ్యను టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ కోరారు. ఎంపీ కావ్యను ఆమె స్వగృహంలో పలువురు నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేసి సన్మానించారు. ఈ సందర్భంగా కడియం కావ్య మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షుడు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, కేంద్ర సంఘ నాయకులు శ్యామ్‌సుందర్, లక్ష్మీప్రసాద్, ములుగు జిల్లా అధ్యక్షుడు పోలు రాజు, హనుమకొండ జిల్లా నాయకులు రాజ్యలక్ష్మి, జయంతి, మాధవి, రాజమౌళి, బింగి సురేష్, రామ్‌ప్రసాద్, రాజేష్ ఖన్నా, గౌతం, రామాంజనేయులు, అనూప్, ప్రణయ్, పృథ్వీ, సుధాకర్, శ్రీనివాస్, శివ, సాయి పాల్గొన్నారు.



ఎంపీ కావ్యను సన్మానిస్తున్న టీఎన్జీవోస్ నేతలు

నంది అవార్డు గ్రహీతకు సన్మానం

హన్మకొండ: తెలంగాణ సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ నుంచి జాతీయ నంది అవార్డు అందుకున్న తోడేటి సత్యం ముదిరాజ్‌ను టీజీ ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ నాయకులు సన్మానించారు. హనుమకొండలోని టీజీ మెపా కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో సత్యంకు టీజీ మెపా రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్, రాష్ట్ర నాయకులు జ్ఞాపిక అందించి అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు నీరటి రాజు, సింగారపు రామకృష్ణ, దండు చిరంజీవి, రాణా ప్రతాప్, ఈశ్వరయ్య పాల్గొన్నారు.



సత్యంను సన్మానిస్తున్న మెపా నాయకులు